SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 178 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | గురువారం 17-09-2026

# ఇంధన పొదుపుతో దేశానికి మరింత భద్రత



❖ఇంధన సామర్థ్యమే మరో విద్యుత్ కేంద్రమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

❖విద్యుత్ ఉత్పత్తితో పాటు విద్యుత్ పొదుపుపైనా దృష్టి సారించాలని తెలిపారు.

ఇంధన సామర్థ్యమే మరో విద్యుత్ కేంద్రమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ ఉత్పత్తితో పాటు విద్యుత్ పొదుపుపైనా దృష్టి సారించాలని తెలిపారు. బుధవారం ఉదయం హెచ్ఐసీసీ నోవాటెల్ హోటల్‌లో జరిగిన CII - ఎనర్జీ ఎఫిషియెన్సీ మిగతా 2లో

## తిరుమలలో శ్రీవారి స్మరణే తప్ప

# మరొకటి వినపడకూడదు

### తిరుమల క్షేత్రంలో నూతన సౌకర్యాలు

➢తిరుమలను ప్రపంచస్థాయి ఆధ్యాత్మిక, సేవా కేంద్రంగా తీర్చిదిద్దే బృహత్ ప్రణాళిక

➢ఆరు కీలక సూత్రాలతో టీటీడీ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం

➢భక్తులకు రూ. 2 లక్షల బీమా, వీఆర్ దర్శనం వంటి పలు నూతన సౌకర్యాల ప్రారంభం


➢తిరుమలలో నెట్-జీరో కర్బన ఉద్గారాల లక్ష్యం.. 100 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రణాళిక

➢5,000 కొత్త ఆలయాల నిర్మాణం, తిరుపతి ఆసుపత్రుల ఏకీకరణకు చారిత్రక నిర్ణయాలు

➢తిరుమలలో రెండో రోజు పర్యటన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీవారి భక్తుడిగా తాను చేపట్టిన పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను గుర్తుచేశారు.

➢1999లో తాను ప్రారంభించిన మ్యూజియాన్ని ఇవాళ ఆధునీకీకరించామని, వేంకటేశ్వరస్వామి చరిత్ర భక్తులందరికీ సులభంగా అర్థమయ్యేలా దీనిని తీర్చిదిద్దామని తెలిపారు.

➢ఈ కార్యక్రమానికి అండగా నిలిచిన ట్రస్టును ఆయన అభినందించారు.



తిరుమలలో రెండో రోజు పర్యటన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీవారి భక్తుడిగా తాను చేపట్టిన పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను గుర్తుచేశారు. 1999లో తాను ప్రారంభించిన మ్యూజియాన్ని ఇవాళ ఆధునీకీకరించామని, వేంకటేశ్వరస్వామి చరిత్ర భక్తులందరికీ సులభంగా అర్థమయ్యేలా దీనిని తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అండగా నిలిచిన ట్రస్టును ఆయన అభినందించారు. రాబోయే ఐదేళ్ల పాటు మ్యూజియం మిగతా 2లో

## వైయస్. జగన్ చేసిన భూ సంస్కరణల జీవోలను దాచేసిన కూటమి ప్రభుత్వం



▶▶ఇప్పుడు తానే చేశానంటూ చంద్రబాబు క్రెడిట్ చోరీ

▶▶అగ్రహం వ్యక్తం చేసిన వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి.

▶▶హామీల ఎగవేత.. పక్కా పథకం ప్రకారం పెన్షన్లు, ఇళ్ల స్థలాల కోత

▶▶కుట్రలు, మోసాలకు చంద్రబాబు సామ్రాట్

తాడేపల్లి:రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం.. ప్రజలను నిలువునా మోసం చేస్తూ, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ సంక్షేమ ఫలాల క్రెడిట్‌ను మిగతా 2లో

# వంద శాతం టారిఫ్‌లకు అమెరికా గ్రీన్‌సిగ్నల్!

●సెనేట్‌లో భారీ మెజార్టీతో ఆమోదం

●రష్యా నుంచి చమురు, సహజవాయువు కొనుగోలు చేసే దేశాలపై భారీగా సుంకాలు విధించేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అధికారం కల్పించే కీలక బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభలో ముందడుగు పడింది.



వాషింగ్టన్: రష్యా నుంచి చమురు, సహజవాయువు కొనుగోలు చేసే దేశాలపై భారీగా సుంకాలు విధించేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మిగతా 2లో

# కుప్పకూలిన భవనం.. నిద్రలోనే 16 మంది మృతి

●గాజా సిటీలో బుధవారం తెల్లవారుజామున ఓ భవనం కూలిపోవడంతో 16 మంది మృతి చెందారు. మృతుల్లో 12 మంది మహిళలు, చిన్నారులు ఉన్నట్లు గాజా ఆరోగ్య శాఖ ప్రతినిధి జాహెర్ అల్ వహీది తెలిపారు.

●శిథిలాల కింద మరికొందరు చిక్కుకుని ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.



గాజా సిటీలో బుధవారం తెల్లవారుజామున ఓ భవనం కూలిపోవడంతో 16 మంది మృతి చెందారు. మృతుల్లో 12 మంది మహిళలు, చిన్నారులు ఉన్నట్లు గాజా మిగతా 2లో

## అసెంబ్లీలో మాట్లాడనివ్వకపోతే

# రాజీనామా చేస్తా



❄'ఈరోజే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా'

❄తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి.

❄అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ అభివృద్ధి విషయం గురించి సభలో మాట్లాడనివ్వకపోతే రాజీనామా చేస్తానని పేర్కొన్నారు.

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ అభివృద్ధి విషయం గురించి సభలో మాట్లాడనివ్వకపోతే రాజీనామా చేస్తానని పేర్కొన్నారు. నిజామాబాద్ ఎవరికి పట్టని జిల్లా మిగతా 2లో

## కేసీఆర్ ఫాంహౌస్ భూములపై విచారణ..

# 30 రోజుల్లో నివేదిక

### సభ జరగకూడదనే అలా వ్యవహరించారు: రేవంత్

★ఫామ్‌హౌస్‌లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆరోపణ

★నెల రోజుల్లో విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచన

★ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచుతామని సీఎం ప్రకటన

★కల్వకుంట్ల కుటుంబానికి 439 ఎకరాలు ఉన్నాయని వెల్లడి

★సెమీకండక్టర్ రంగానికి రెడ్ కార్పెట్.. సింగపూర్ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ

★వాళ్లను చరిత్ర క్షమించదు.. ప్రతిపక్షం తీరుపై సీఎం రేవంత్ ఫైర్

★తెలంగాణలో సెమీకండక్టర్ల పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్న సింగపూర్ బృందం

★రాష్ట్రంలో అత్యాధునికి మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయన్న ముఖ్యమంత్రి

★సెమీకండక్టర్ పరిశ్రమకు పూర్తి స్థాయిలో సహకారాన్ని అందిస్తామని హామీ

★మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు.



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. బుధవారం శాసనసభలో మాట్లాడిన ఆయన, ఈ విచారణను 30 రోజుల్లోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కేసీఆర్‌కు 700 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందో లేదో నిగ్గుతేల్చాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ విషయాన్ని కేసీఆర్ ఎందుకు వెల్లడించలేదని ఆయన ప్రశ్నించారు. విచారణలో ఆ భూమి ప్రభుత్వానిదని తేలితే, దాన్ని నిరుపేదలకు పంచిపెడతామని సభలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మిగతా 2లో

# వైఎస్ వివేకా హత్య కేసు: న్యాయస్థానం కీలక ఆదేశాలు



⌘పిటిషన్లకు విచారణార్హత లేదని స్పష్టీకరణ

⌘కేసు విచారణలో కీలక పరిణామం

⌘వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులకు నాంపల్లి సీబీఐ కోర్టు లో భారీ షాక్ తగిలింది.

⌘ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న ఏ1 గంగిరెడ్డి, ఏ3 ఉమాశంకర్‌రెడ్డి, ఏ6 ఉదయ్‌కుమార్ రెడ్డి దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్లను కోర్టు ఏకగ్రీవంగా తోసిపుచ్చింది.

వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులకు నాంపల్లి సీబీఐ కోర్టు లో భారీ షాక్ తగిలింది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న ఏ1 గంగిరెడ్డి, ఏ3 ఉమాశంకర్‌రెడ్డి, ఏ6 ఉదయ్‌కుమార్ రెడ్డి దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్లను కోర్టు ఏకగ్రీవంగా తోసిపుచ్చింది. ఈ డిశ్చార్జ్ పిటిషన్లపై మిగతా 2లో

## ప్రైవేటుకు దీటుగా సర్కారీ బడులు..

# నెల్లూరులో ఆధునిక పాఠశాలలను ప్రారంభించిన మంత్రి లోకేశ్

### ఫలితాలపై దృష్టి పెట్టండి: మంత్రి లోకేశ్

●నెల్లూరులో ఆధునికీకరించిన ఆర్ఎస్ఆర్, డీఎస్ఆర్ ప్రభుత్వ స్కూళ్లను ప్రారంభించిన మంత్రి

●వీపీఆర్ ఫౌండేషన్ రూ.8.3 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆర్ఎస్ఆర్ స్కూల్‌కు కార్పొరేట్ హంగులు

●డిజిటల్ తరగతులు, రోబోటిక్స్ ల్యాబ్, సింథటిక క్రీడా ప్రాంగణం వంటి ప్రత్యేకతలు

●పాఠశాల పనితీరుపై సమీక్ష.. ఉత్తీర్ణత శాతం పెంచాలని అధికారులకు లోకేశ్ ఆదేశం

●కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి, ఇతర టీడీపీ నేతలు



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా నెల్లూరు నగరంలో మరో ముందడుగు పడింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో అత్యంత ఆధునికంగా అభివృద్ధి చేసిన రెండు ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. మిగతా 2లో

## డీఎస్సీ స్కామ్‌కు బాధ్యత వహిస్తారా? లేదా?



అభ్యర్థులు నిజాయితీగా ఉద్యోగం పొందేందుకు ఏళ్ల తరబడి కాలాన్ని, డబ్బును వెచ్చిస్తారు

అయితే వ్యవస్థ విఫలమైతే మొత్తం నియామక ప్రక్రియపైనే నమ్మకం పోతుంది

చివరకు వారు తీవ్ర నిరాశకు గురవుతారు

అర్హులకు ఉద్యోగాలివ్వడం అన్నది మీ ఇష్టాయిష్టాలు కావు.. అది ప్రభుత్వ బాధ్యత

డీఎస్సీ స్కామ్‌కు బాధ్యత వహిస్తారా.. లేదా? అని ముఖ్యమంత్రి చంద్రబాబును వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం మిగతా 2లో

## '22-ఎ అవకతవకలపై

# జ్యూడిషియల్ ఎంక్వయిరీ జరగాలి'

### 'భూభారతి పేరుతో భూ హారతి చేస్తున్నారు.

●22-ఎ అవకతవకలపై జ్యుడిషియల్ ఎంక్వైయిరీ జరగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

●అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించడానికి మూడేళ్లు ఎందుకు పట్టిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

●మూడేళ్లపాటు సెటిల్మెంట్లు చేసుకొని ఇప్పుడు రెగ్యులరైజ్ చేసుకుంటున్నారన్న ఆయన రేవంత్ రెడ్డి ప్రతి స్కీమ్ వెనక ఒక పెద్ద స్కాం ఉంటుందని ఆరోపించారు.



22-ఎ అవకతవకలపై జ్యుడిషియల్ ఎంక్వైయిరీ జరగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించడానికి మూడేళ్లు ఎందుకు పట్టిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మిగతా 2లో

## వంద శాతం టారిఫ్‌లకు అమెరికా గ్రీన్‌సిగ్నల్!

అధికారం కల్పించే కీలక బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభలో ముందడుగు పడింది. 'లిండ్సేఓ గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026'పై ఓటింగ్‌లో భాగంగా 214--211 ఓట్ల తేడాతో కీలక ప్రొసీజరల్ ఆమోదం పొందింది. ఈ బిల్లులో భారత్, చైనా వంటి రష్యా చమురు కొనుగోలు చేసే దాదాపు 10 దేశాలపై గరిష్ఠంగా 100 శాతం టారిఫ్ విధించే అధికారం అధ్యక్షుడికి ఇవ్వాలని ప్రతిపాదించారు. అయితే, హౌస్‌లో ఈ దశలో జరిగిన ఓటింగ్ తుది ఆమోదం కాదు. బిల్లుపై తుది ఓటింగ్ బుధవారం జరగాల్సి ఉంది. అది ఆమోదం పొందిన తర్వాతే అధ్యక్షుడి సంతకం కోసం వైట్‌హౌస్‌కు వెళ్లే అవకాశం ఉంటుంది.రష్యా నుంచి భారీ స్థాయిలో ముడి చమురు దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ ఒకటి. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించినప్పటికీ.. భారత్ తన ఇంధన అవసరాల కోసం రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగించింది. ఇప్పుడు ప్రతిపాదిత అమెరికా చట్టం అమల్లోకి వస్తే.. రష్యా నుంచి ఇంధన దిగుమతులు కొనసాగించే దేశాలపై అదనపు టారిఫ్‌లకు మార్గం ఏర్పడుతుంది. బిల్లులో 100 శాతం వరకు టారిఫ్ విధించే అధికారం అధ్యక్షుడికి ఇవ్వాలని ప్రతిపాదించారు. అంటే చట్టం ఆమోదం పొందినంత మాత్రాన భారత్‌పై వెంటనే 100 శాతం టారిఫ్ అమల్లోకి వచ్చినట్లు కాదు. టారిఫ్ విధించాలా? ఎంత విధించాలి? అనే నిర్ణయం అధ్యక్షుడి వద్దే ఉంటుంది.ఈ బిల్లు కేవలం రష్యా చమురు కొనుగోలు చేసే దేశాలపై టారిఫ్‌లకు మాత్రమే పరిమితం కాదు. రష్యా నాయకత్వం, ఆర్థిక సంస్థలు, ఇంధన రంగంతో పాటు ఆంక్షలను తప్పించుకోవడానికి ఉపయోగిస్తున్నట్లు అమెరికా భావిస్తున్న 'షాడో ఫ్లీట్'పై కూడా ఆంక్షలను కఠినతరం చేయాలని ప్రతిపాదించింది. రష్యా చమురు ఆదాయం ఉక్రెయిన్‌పై కొనసాగుతున్న యుద్ధానికి నిధులుగా ఉపయోగపడుతోందన్నది అమెరికా చట్టసభ సభ్యుల వాదన. అలాగే ఇరాన్‌పై ఇప్పటికే ఉన్న ఆంక్షలను పొడిగించే నిబంధనలు కూడా ఈ ప్యాకేజీలో ఉన్నాయి.

## కుప్పకూలిన భవనం.. నిద్రలోనే 16 మంది మృతి

ఆరోగ్య శాఖ ప్రతినిధి జాహెర్ అల్ వహీది తెలిపారు. శిథిలాల కింద మరికొందరు చిక్కుకుని ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.కూలిపోయిన భవనంలో సుమారు 6 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇజ్రాయెల్ దాడుల కారణంగా భవనం ఇప్పటికే తీవ్రంగా దెబ్బతిని, ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదకర స్థితిలో ఉన్నట్లు తెలిసినా.. అక్కడే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని గాజా పౌర రక్షణ సిబ్బంది తెలిపారు. "ప్రత్యామ్నాయాలు లేకపోవడంతో వారికి మరో మార్గం లేకుండా పోయింది" అని సహాయక సిబ్బంది అబౌద్ మజ్దలావి పేర్కొన్నారు.భవనం కూలిన వెంటనే స్థానికులు తమ కుటుంబ సభ్యుల కోసం శిథిలాల్లో గాలించారు. కొందరు సహాయక సిబ్బందితో కలిసి శిథిలాలను తొలగిస్తూ ప్రాణాలతో ఉన్నవారిని గుర్తించేందుకు ప్రయత్నించారు. అయితే అక్కడ దుమ్ముతో నిండిన దుప్పట్లు, శిథిలాలు మాత్రమే కనిపించాయి.కాల్పుల విరమణ ఒప్పందం కుదిరి దాదాపు ఏడాది అవుతున్నా గాజాలో పునర్నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. గాజాలోని సుమారు 2 కోట్ల మంది జనాభా ప్రస్తుతం భూభాగంలో సగం కంటే తక్కువ ప్రాంతంలోనే జీవిస్తున్నారు. ఇజ్రాయెల్ దళాల చుట్టుముట్టిన పరిస్థితుల్లో వారు సహాయ సామగ్రిపై ఆధారపడుతున్నారు.

## అసెంబ్లీలో మాట్లాడనివ్వకపోతే రాజీనామా చేస్తా

అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రుల జిల్లాలకు ఎక్కువ నిధులు తీసుకెళ్తున్నారని.. తమ నియోజకవర్గాలను పట్టించు కోకపోతే ఈ రోజే రాజీనామా చేస్తానని చెప్పుకొచ్చారు. చాలా ఏళ్లుగా ఆర్మూర్‌లో రెవెన్యూ కార్యాలయం కట్టాలని తాను కోరుతున్నానని.. అయినా ఎందుకు పట్టించుకోవడం లేదని రాకేశ్ రెడ్డి ప్రశ్నించారు.ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దివ్యాంగుల హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. ఈరోజు (బుధవారం) హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద పాయల్ శంకర్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల హామీల్లో భాగంగా దివ్యాంగులకు ఇచ్చిన పెన్షన్ హామీ రూ. 6016లకు పెంచాలని పట్టుబట్టారు. దివ్యాంగుల కోటాలోని ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని అడిగారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులు, మెట్రో రైల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని కోరారు. రంగారెడ్డి పరిధిలోని ఆర్థోపెడిక్ సదనాలను హైదరాబాద్ పరిధిలోకి తరలించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక అవసరాలు ఉన్న దివ్యాంగ విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక శిక్షణ తీసుకున్న ఉపాధ్యాయులను వెంటనే నియమించాలని పాయల్ శంకర్ పట్టుబట్టారు.రాష్ట్రంలోని ముఖ్యమంత్రి, మంత్రుల అసెంబ్లీ నియోజకవర్గాలకు అభివృద్ధి పనుల కోసం కేటాయిస్తున్న నిధుల్లో కనీసం సగం మేర ఆర్మూర్ నియోజకవర్గానికి కూడా కేటాయించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా నియోజకవర్గంలోని సమస్యలను ముఖ్యమంత్రి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతున్నప్పటికీ స్పందన లేదని అన్నారు.అవసరమైతే ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఈరోజే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఆయన అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆర్మూర్ నియోజకవర్గ సమస్యలను ఎమ్మెల్యే ప్రస్తావించారు. ఆర్మూర్‌లో ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న రెవెన్యూ కార్యాలయాల పరిస్థితిపై పలుమార్లు ప్రశ్నించినా పట్టించుకునే నాథుడే లేడని రాకేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం, మంత్రుల నియోజకవర్గాలకు ఏ విధంగా నిధులు కేటాయిస్తున్నారనే వివరాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు.

## వైఎస్ వివేకా హత్య కేసు: న్యాయస్థానం కీలక ఆదేశాలు

సమగ్రంగా విచారించిన నాంపల్లి సీబీఐ ప్రత్యేక కోర్టు, వాటికి చట్టపరంగా ఎలాంటి విచారణార్హత లేదని స్పష్టం చేసింది. సీబీఐ సేకరించిన ప్రాథమిక సాక్ష్యాధారాలు, ఛార్జ్‌షీట్ లోని నివేదికల ఆధారంగా నిందితులు విచారణను ఎదుర్కోవాల్సిందేనని న్యాయస్థానం తేల్చిచెప్పింది.న్యాయస్థానం తీసుకున్న ఈ నిర్ణయంతో నిందితుల వ్యూహానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. హత్య కేసు నుంచి బయటపడాలని భావించిన నిందితులకు ఈ తీర్పు ద్వారా నిరాశే మిగిలింది. దీనితో రాబోయే రోజుల్లో ఈ కేసులో విచారణ మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉంది.తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు లో నిందితులకు నాంపల్లిలోని ప్రత్యేక సీబీఐ కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తమపై నమోదైన అభియోగాల నుంచి విముక్తి కల్పించాలని కేసులోని ప్రధాన నిందితులు దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్లను న్యాయస్థానం నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. ఏ1 ఎర్ర గంగిరెడ్డి, ఏ3 ఉమాశంకర్‌రెడ్డి, ఏ6 గజ్జల ఉదయ్‌కుమార్ రెడ్డిలు దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లపై సమగ్ర విచారణ చేపట్టిన సీబీఐ ప్రత్యేక కోర్టు, వారి అభ్యర్థనలకు ఎలాంటి విచారణార్హత లేదని స్పష్టం చేస్తూ పిటిషన్లను కొట్టివేసింది.వివేకా హత్య కేసులో ఇప్పటికే సీబీఐ అధికారులు దాఖలు చేసిన ఛార్జిషీట్లు, సమర్పించిన కీలక సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం.. నిందితులపై మోపిన అభియోగాలు విచారించదగినవేనని పేర్కొంది. ఈ క్రమంలోనే వారిని కేసు నుంచి తప్పించేందుకు నిరాకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పిటిషన్లు కొట్టివేతకు గురికావడంతో నిందితులు పూర్తిస్థాయి ట్రయల్‌ను ఎదుర్కోవాల్సిందేనని స్పష్టమైంది. ఈ నిర్ణయంతో కీలక మలుపు తిరిగిన వివేకా హత్య కేసు విచారణ ప్రక్రియ మరింత వేగం పుంజుకోనుంది.

## ఇంధన పొదుపుతో దేశానికి మరింత భద్రత

కౌన్సిల్ నిర్వహించే 25వ 'ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్-2026' కార్యక్రమానికి భట్టి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉత్పత్తి చేసే విద్యుత్ కంటే అవసరం లేకుండా పొదుపు చేసే విద్యుత్ యూనిటే చౌకైనదని చెప్పుకొచ్చారు. ఇంధన సామర్థ్యాన్ని కేవలం పర్యావరణ బాధ్యతగా చూడొద్దని.. ఇంధన సామర్థ్యం ఆర్థిక పోటీతత్వాన్ని పెంచే వ్యూహమని తెలిపారు.మెరుగైన మోటార్లు, శీతలీకరణ వ్యవస్థలతో విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలని డిప్యూటీ సీఎం సూచించారు. స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్‌తో విద్యుత్ వృథాను అరికట్టాలన్నారు. ప్రతి మెగావాట్ విద్యుత్ డిమాండ్ తగ్గితే విద్యుత్ వ్యవస్థపై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణలో విద్యుత్ డిమాండ్ మరింత పెరుగుతుందన్నారు. పరిశ్రమలు, తయారీ, డేటా సెంటర్లు, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్ రంగాలకు మరింత విద్యుత్ అవసరమని వెల్లడించారు. తక్కువ పీక్ డిమాండ్‌తో విద్యుత్ ఉత్పత్తి, ట్రాన్స్‌మిషన్‌పై ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. ఇంధన పొదుపుతో దేశానికి మరింత ఇంధన భద్రత ఏర్పడుతుందని చెప్పారు.భారత్‌లో మంచి పైలట్ ప్రాజెక్టులకు కొరత లేదని భట్టి స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధనం, విద్యుదీకరణ, డిజిటలైజేషన్‌తో ఇంధన సామర్థ్యాన్ని పెంచాలని అన్నారు. ాా×తో విద్యుత్ వృథాను గుర్తించి వినియోగాన్ని మరింత సమర్థవంతం చేయాలన్నారు. భవిష్యత్తులో కర్మాగారాలు కేవలం విద్యుత్ వినియోగదారులుగా కాకుండా విద్యుత్ వ్యవస్థలో చురుకైన భాగస్వాములు కావాలని సూచించారు. ఇంధన సామర్థ్యాన్ని ఏడాదికి ఒకసారి చేసే ఆడిట్‌గా కాకుండా నిరంతర నిర్వహణ ప్రక్రియగా మార్చాలన్నారు. ప్రభుత్వం, పరిశ్రమలు, టెక్నాలజీ సంస్థలు, ఆర్థిక సంస్థలు, విద్యా సంస్థలు కలిసి పనిచేయాలని చెప్పారు. స్థిరమైన అభివృద్ధికి ఇంధన సామర్థ్యమే అత్యంత ఆచరణాత్మక మార్గమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## వైయస్. జగన్ చేసిన భూ సంస్కరణల జీవోలను దాచేసిన కూటమి ప్రభుత్వం

నిర్లజ్జగా చోరీ చేస్తోందని వైయస్సార్‌సీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తాడేపల్లి వైయస్సార్‌సీపీ కార్యాలయంలో ఇవాళ మీడియాతో మాట్లాడారు. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రికార్డు స్థాయిలో 30 లక్షల మంది మహిళలకు శాశ్వత ఇళ్ల పట్టాలు ఇచ్చి, 20 లక్షలకు పైగా పక్కా గృహాలను నిర్మించడమే కాకుండా, విప్లవాత్మక నిర్ణయాలతో 20 ఏళ్లు దాటిన అసైన్డ్ భూములపై అసలు అసైనీలకే పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తూ జీవో ఎంఎస్ 596 తీసుకొచ్చిందని గుర్తు చేశారు. దాదాపు 15.21 లక్షల మంది నిరుపేద రైతులకు చెందిన 27.41 లక్షల ఎకరాలను ఫ్రీహోల్డ్ చేసి, వివిధ నిషేధిత జాబితాల నుంచి 35.44 లక్షల ఎకరాలను విముక్తి కల్పించి, గిరిజనులకు డీకేటీ, ఆర్వోఎఫ్ఆర్ పట్టాల ద్వారా వేలాది ఎకరాలపై హక్కులు కల్పించిన ఘనత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. అయితే తన రెండున్నరేళ్ల పాలనలో పేదలకు ఒక్క గజం నివాస స్థలం కూడా ఇవ్వకుండా, ఏ కొత్త సంస్కరణలు చేపట్టకుండా చేతులెత్తేసిన చంద్రబాబు.. ఎన్నికల ముందు అసైన్డ్ భూములపై విషప్రచారం చేసి ఆ జీవోలను గల్లాపెట్టెలో పెట్టి తాళాలు వేశారని మండిపడ్డారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటంతో జగన్ ప్రభుత్వం తెచ్చిన జీవోల తాళాలు తీసి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు దక్కిన ఫ్రీహోల్డ్, డీకేటీ, గృహ నిర్మాణ పథకాల ప్రయోజనాలన్నింటినీ తానే చేసినట్లు డబ్బా కొట్టుకుంటూ అబద్ధాలతో ప్రచారం చేసుకోవడం పచ్చి మోసమని ఆయన మండి పడ్డారు.

## కేసీఆర్ ఫాంహౌస్ భూములపై విచారణ.. 30 రోజుల్లో నివేదిక

కల్వకుంట్ల కుటుంబానికి ఉన్న భూముల వివరాలను కూడా రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ కుటుంబానికి సిద్దిపేటలో 67.5 ఎకరాలు, కేటీఆర్ కుటుంబానికి 123 ఎకరాలు, హరీశ్‌రావు కుటుంబానికి 30 ఎకరాలు, కవిత కుటుంబానికి 37 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు. తొమ్మిది జిల్లాల పరిధిలోని 24 మండలాల్లో కల్వకుంట్ల కుటుంబానికి మొత్తం 439 ఎకరాల భూమి ఉందని ఆయన పేర్కొన్నారు. జోగినపల్లి సంతోష్ కుమార్ కుటుంబానికి 79 ఎకరాలు, నవీన్ రావుకు 52 ఎకరాలు, కొండల్ రావుకు 48 ఎకరాల భూమి ఉందని వెల్లడించారు. కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌస్‌పై తాను బాంబులు ఎందుకు వేస్తానని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. నేనేమైనా బిన్ లాడెన్‌నా అని ఆయన ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు.అదే సమయంలో, ఎల్బీనగర్ పరిధిలోని జీవో 118 కింద ఉన్న భూముల క్రమబద్ధీకరణపై కూడా సీఎం కీలక ప్రకటన చేశారు. ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్న సుమారు 9,500 మందికి త్వరలోనే శుభవార్త అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సభ ప్రారంభమైన రోజే బీఆర్ఎస్ వికృత చేష్టలకు పాల్పడిందంటూ సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. అసెంబ్లీలో 22ఏ అంశంపై చర్చలో ఆయన మాట్లాడుతూ.. 22ఏపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని.. 22ఏ చర్చించాలని ప్రభుత్వం ముందే నిర్ణయం తీసుకుందన్నారు. ఆదర్శంగా ఉండాల్సి కొందరు ప్రజాప్రతినిధులు వికృత చేష్టలకు పాల్పడ్డారంటూ సీఎం మండిపడ్డారు."ఎట్టి పరిస్థితుల్లోనూ సభ జరగకూడదనే ఇలా వ్యవహరించారు. రాష్ట్రంలో సమస్యలు రావాలని పక్క రాష్ట్రాలకు వెళ్లి క్షుద్ర పూజలు చేశారు. గత తప్పిదాలపై సభలో చర్చ జరుగుతుందని బీఆర్ఎస్ తెలుసు. రైతులకు, పేదలకూ మా ప్రభుత్వం అన్యాయం చేయదు. అసెంబ్లీ నిర్వహణలో గత ప్రభుత్వ రూల్స్‌నే మేం పాటిస్తున్నాం" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు."సీఎం రేవంత్‌రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా బీఆర్ఎస్ సభ్యులు సభలో వ్యవహరించారు కాబట్టే సస్పెన్షన్‌కు గురయ్యారు. 22ఏ వారసత్వంగా వచ్చిన సమస్య. 22ఏ ద్వారా కొందరు వ్యక్తులు, కొన్ని పార్టీలు భూ దోపిడీ కి పాల్పడ్డాయి. బహిష్కరణకు సంబంధించిన కార్యాచరణ తీసుకోవాలంటే చరిత్రను అర్థం చేసుకోవాలి. చరిత్రను అవగాహన చేసుకుని అందులో నుంచి పాఠాలు నేర్చుకోవాలి. గతంలో జరిగిన తప్పిదాలను గుర్తించి వాటిని సరిదిద్దుకోవాలి. గత అనుభవాల ఆధారంగా భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. ప్రస్తుతంలో జరుగుతున్న తప్పిదాలపై సభలో చర్చ జరగాలిసభలో జరిగే చర్చలు మీడియా ద్వారా ప్రజల్లోకి వెళ్తాయి. ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు అన్యాక్రాంతం చేసిన అంశంపై సభలో చర్చ జరగాలి. ప్రభుత్వ భూములను పరిరక్షించే అంశాన్ని సభలో ప్రస్తావించకుండా ఉండలేం. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై చర్చ జరగకూడదనుకోవడం సరికాదు. విద్యార్థులకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సభలో చర్చ జరగాలి. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చర్చించాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై కూడా సభలో చర్చ జరగాలిగత ప్రభుత్వాల నుంచి వారసత్వంగా ప్రభుత్వానికి వచ్చిన అంశాలను కూడా సభలో చర్చించాలి. ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చిన సమస్యలపై కూడా సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది. కరువు పీడిత ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ కొంతమంది ప్రజాప్రతినిధులు రాష్ట్రాలు తిరిగి ఆందోళనలు చేసిన అంశాలు కూడా సభలో చర్చకు వస్తాయి. ప్రజా సమస్యలపై గతంలో ప్రజాప్రతినిధులు చేసిన కార్యక్రమాలను కూడా సభలో ప్రస్తావించాల్సి ఉంటుంది. అలాంటి అంశాలు సభలో చర్చకు వస్తాయని తెలిసి సభ ప్రారంభం రోజే అనాగరికమైన ఆలోచనతో వ్యవహరించడం సరికాదుసభ్య సమాజం తలదించుకునే విధంగా వ్యవహరించడం సమర్థనీయం కాదు. మహిళలను అవమానించే విధంగా ఎవరైనా వ్యవహరించినా ప్రభుత్వం సహించదు. మహిళలను అవమానించడం అనాగరికమైన చర్య. పోలీస్ శాఖలో కింది స్థాయి సిబ్బంది అయినా, ఉన్నతాధికారి అయినా చట్టం ముందు సమానమే.ప్రజాప్రతినిధి అయినా, సాధారణ వ్యక్తి అయినా చట్టం ముందు సమానమే. ఎవరూ చట్టానికి అతీతులు కాదు. మా ప్రభుత్వానికి ప్రతి మహిళ సమానమే. ప్రతి మహిళ ఆత్మగౌరవాన్ని కాపాడటం మా ప్రభుత్వ బాధ్యత. మహిళల గౌరవం, ఆత్మగౌరవానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. మహిళలను అవమానించే చర్యలకు ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ఇవ్వదు" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.భవిష్యత్తు ప్రపంచ సాంకేతిక రంగాన్ని, కృత్రిమ మేధస్సు విప్లవాన్ని శాసించబోతున్న సెమీకండక్టర్ రంగానికి తెలంగాణ ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరుస్తోంది. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే వ్యూహంలో భాగంగా, రాష్ట్రంలో సెమీకండక్టర్ పరికరాలు, చిప్ డిజైనింగ్, తయారీ పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది.

## తిరుమలలో శ్రీవారి స్మరణే తప్ప మరొకటి వినపడకూడదు

నిర్వహణ బాధ్యతలను సదరు ట్రస్టుకే అప్పగిస్తున్నట్లు స్పష్టం చేశారు. తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడికి రక్షణ కల్పించేలా ఎల్ఐసీ ద్వారా రూ.2 లక్షల ఉచిత బీమా అందిస్తున్నామని, దీనికోసం ఆధార్ ఆధారిత పేపర్‌లెస్ క్లెయిమ్ విధానాన్ని తీసుకొచ్చామని వెల్లడించారు.తిరుమల ప్రాంతం అత్యంత పవిత్రంగా ఉండాలని, ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ రాజకీయాలకు వేదిక కాకూడదని పేర్కొన్నారు. ఇక్కడ శ్రీవేంకటేశ్వరస్వామి నామస్మరణ తప్ప వేరేది వినపడకూడదని, భక్తులు ఏ విషయంలోనూ ఇబ్బంది పడకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమలలో కొత్తగా 32 ఎలక్ట్రిక్ (జుఎ) బస్సులను ప్రారంభించామని తెలిపారు. ఇందులో రిలయన్స్ సంస్థ 25, భారత్ బయోటెక్ సంస్థ 7 బస్సులను విరాళంగా అందించాయని, సేవాభావం తో ముందుకొచ్చే ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పిస్తామని చెప్పారు.ఇప్పటికే సుమారు 12 లక్షల మంది శ్రీవారి సేవకులుగా పేర్లు నమోదు చేసుకున్నారని, వీరిలో వివిధ రంగాలకు చెందిన వైద్య, విద్యా నిపుణులు కూడా సేవలు అందిస్తున్నారని కొనియాడారు.తిరుమల క్షేత్రాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమ ఆధ్యాత్మిక, సేవా కేంద్రంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తిరుమల పవిత్రతను కాపాడుతూనే, భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించడం, సమాజ సేవను దైవ సేవతో అనుసంధానించడం ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానాన్ని (టీటీడీ) కొత్త పుంతలు తొక్కించేందుకు ఒక సమగ్ర, దీర్ఘకాలిక ప్రణాళికను ఆయన ఆవిష్కరించారు. తన తిరుమల పర్యటనలో భాగంగా రెండో రోజు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో, టీటీడీ భవిష్యత్ కార్యాచరణపై ఆయన సుదీర్ఘంగా వివరించారు.

సేవయే దైవానికి మార్గం.. ఆరు సూత్రాల ప్రణాళిక

"మానవ సేవే మాధవ సేవ" అనే సిద్ధాంతాన్ని పునరుద్ధాటించిన చంద్రబాబు, శ్రీవారి కృపకు పాత్రులు కావాలంటే ప్రజలకు సేవ చేయడమే ఏకైక మార్గమని ఉద్ఘాటించారు. ఈ స్ఫూర్తితో టీటీడీ కార్యకలాపాలను ఆరు ప్రధాన సూత్రాల ఆధారంగా ముందుకు నడిపించనున్నట్లు తెలిపారు.

1. అన్నదానం: ఎన్టీ రామారావు ప్రారంభించిన ఈ మహత్తర కార్యక్రమాన్ని మరింత మెరుగుపరుస్తామని, రూ. 3,168 కోట్ల కార్పస్ ఫండ్‌తో భవిష్యత్తులోనూ నిరంతరాయంగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. భక్తుల సూచన మేరకు అన్నప్రసాదంలో మజ్జిగకు బదులు పెరుగు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

2. ప్రాణదానం, వైద్య సేవలు: తాను ప్రారంభించిన ప్రాణదానం ట్రస్ట్ సహా, తిరుపతిలోని స్విమ్స్, బర్డ్, రుయా, చిన్నపిల్లల ఆసుపత్రి, నూతన కార్డియాలజీ ఆసుపత్రి, టాటా క్యాన్సర్ ఆసుపత్రి, అరవింద్ కంటి ఆసుపత్రి వంటి అన్ని వైద్యశాలలను ఒకే గొడుగు కిందకు తెచ్చి, ఒక అపెక్స్ బాడీని ఏర్పాటు చేస్తామన్నారు. దీని ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న 800 మందికి పైగా రిజిస్టర్ చేసుకున్న శ్రీవారి వైద్య సేవకుల సేవలను వినియోగించుకొని, తిరుపతిని ఒక అత్యుత్తమ వైద్య కేంద్రంగా (ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఎక్సలెన్స్) మారుస్తామని వివరించారు.

3. శ్రీవారి సేవకులు: ఇప్పటికే 12 లక్షల మంది నమోదు చేసుకున్న శ్రీవారి సేవకులకు ఉన్నతస్థాయిలో శిక్షణ ఇచ్చి వారి సేవలను వైద్యం, విద్య, సాంస్కృతిక రంగాల్లో వినియోగించుకుంటామని తెలిపారు. వారి నైపుణ్యాలను సమాజ సేవకు అనుసంధానం చేస్తామన్నారు.

4.విద్యాదానం: టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలను పూర్తిగా ప్రక్షాళన చేసి, ఉపాధి ఆధారిత విద్యను అందిస్తామన్నారు. పాలిటెక్నిక్ కళాశాలను పీఎం-శ్రీ కింద అభివృద్ధి చేసి, తిరుపతిని పారిశ్రామిక, ఎగుమతుల హబ్‌గా మార్చేందుకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందిస్తామని చెప్పారు.

5. దేవాలయాల నిర్మాణం: శ్రీవాణి ట్రస్ట్ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా రూ. 20 లక్షల నుంచి రూ. 40 లక్షల వ్యయంతో 5,000 చిన్న ఆలయాలను నిర్మిస్తామని ప్రకటించారు. నియోజకవర్గ కేంద్రాల్లో రూ. 5 నుంచి 10 కోట్లతో పెద్ద ఆలయాలు నిర్మించి, వాటికి ఈ చిన్న ఆలయాలను "హబ్ అండ్ స్పోక్" నమూనాలో అనుసంధానిస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా హిందువులు అధికంగా ఉన్న నగరాల్లో శ్రీవారి ఆలయాలను నిర్మించే ప్రణాళికను కూడా వేగవంతం చేస్తామన్నారు.6. వృక్షో గోవిందం, పర్యావరణ పరిరక్షణ: తిరుమల కొండపై ఇప్పటికే 89.4% ఉన్న పచ్చదనాన్ని మరింత పెంచుతామని, "పవిత్ర వనం" ఏర్పాటు చేసి ఔషధ మొక్కలను పెంచుతామన్నారు. నీటి సంరక్షణ చర్యలు పూర్తి చేసి, వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మారుస్తామని తెలిపారు.ఈ సందర్భంగా పలు నూతన సౌకర్యాలను చంద్రబాబు ప్రారంభించారు. రూ. 104 కోట్లతో టీసీఎస్ ఆధునీకరించిన శ్రీవారి మ్యూజియంను ఆయన సందర్శించారు. ఇందులో 14 గ్యాలరీలు, 8,000కు పైగా ప్రదర్శన వస్తువులు, 6,000 కళాఖండాలు ఉన్నాయని, దీని నిర్వహణ బాధ్యతలను కూడా ఐదేళ్ల పాటు టీసీఎస్ వారే చూసుకుంటారని తెలిపారు. అలాగే, ప్రతి భక్తుడికి ఎల్ఐసీ ద్వారా రూ. 2 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని ఆధార్ ఆధారిత పేపర్‌లెస్ విధానంలో ప్రారంభించారు. క్యూ కాంప్లెక్స్‌లో భక్తుల కోసం "దుర్లభ దర్శనం" పేరుతో 13 నిమిషాల వర్చువల్ రియాలిటీ (వీఆర్) అనుభూతిని, లైవ్ మెడిటేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఇది భక్తులకు మానసిక ప్రశాంతతను అందిస్తుందన్నారు. రిలయన్స్, భారత్ బయోటెక్ ఫౌండేషన్ అందించిన 32 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. వీటిని కూడా ఏసీ బస్సులుగా మార్చాలని సూచించారు.2003లో అలిపిరి వద్ద జరిగిన క్లైమోర్ మైన్ల దాడి నుంచి తనను కాపాడింది సాక్షాత్తూ శ్రీ వేంకటేశ్వర స్వామియేనని, ఇది తనకు పునర్జన్మ అని చంద్రబాబు భావోద్వేగంగా గుర్తుచేసుకున్నారు.

## ప్రైవేటుకు దీటుగా సర్కారీ బడులు..
## నెల్లూరులో ఆధునిక పాఠశాలలను ప్రారంభించిన మంత్రి లోకేశ్

ఈ కార్యక్రమానికి ఆయన నెల్లూరు చేరుకోగా, మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహా పలువురు జిల్లా టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు.ముందుగా నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి చెందిన వీపీఆర్ ఫౌండేషన్ అందించిన రూ.8.3 కోట్ల ఆర్థిక సహకారంతో సమూలంగా ఆధునికీకరించిన ఆర్.ఎస్.ఆర్. మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నూతన భవనాలను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణమంతా కలియతిరిగి విద్యార్థులతో ముచ్చటించారు. తరగతి గదులు, ప్రయోగశాలలు, డైనింగ్ హాల్‌ను పరిశీలించి, మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు.వీపీఆర్ ఫౌండేషన్ నిధులతో రెండు అంతస్తుల్లో నిర్మించిన ఈ పాఠశాలలో మొత్తం 43 తరగతి గదులను అందుబాటులోకి తెచ్చారు. డిజిటల్ బోధన కోసం ప్రతి గదిలో ఎల్ఈడీ స్క్రీన్లు, ఆధునిక బెంచీలు ఏర్పాటు చేశారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థులకు ప్రయోగాత్మక, సాంకేతిక విద్య అందించేందుకు ప్రత్యేకంగా కంప్యూటర్, రోబోటిక్స్, ఆస్ట్రో, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లను సిద్ధం చేశారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఆర్ట్, మ్యూజిక్, డ్యాన్స్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేయడం విశేషం.చదువుతో పాటు క్రీడలకు కూడా పెద్దపీట వేస్తూ పాఠశాలలో ఎకరం విస్తీర్ణంలో విశాలమైన క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేశారు. ఇందులో ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్టులతో పాటు సుమారు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో సింథటిక్ కోర్టును, అవుట్‌డోర్ జిమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. అనంతరం మూలపేట 39వ డివిజన్‌లో రూ.13.4 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆధునికీకరించిన దేవిరెడ్డి శారద (డీఎస్ఆర్) ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలను కూడా లోకేశ్ ప్రారంభించారు.పాఠశాలల ప్రారంభోత్సవం అనంతరం, ఆర్.ఎస్.ఆర్. పాఠశాల పనితీరుపై ప్రధానోపాధ్యాయుడు, ఇతర అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష నిర్వహించారు. కేవలం భవనాలు నిర్మిస్తే సరిపోదని, విద్యా ప్రమాణాలు, ఫలితాలు కూడా మెరుగుపడాలని స్పష్టం చేశారు. గతేడాది పదో తరగతిలో కేవలం 60.19 శాతం ఉత్తీర్ణత మాత్రమే నమోదవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు, ఎన్‌రోల్‌మెంట్ ఎందుకు తగ్గుతున్నాయని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.శరణి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## '22-ఎ అవకతవకలపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ జరగాలి'

మూడేళ్లపాటు సెటిల్మెంట్లు చేసుకొని ఇప్పుడు రెగ్యులరైజ్ చేసుకుంటున్నారన్న ఆయన రేవంత్ రెడ్డి ప్రతి స్కీమ్ వెనక ఒక పెద్ద స్కాం ఉంటుందని ఆరోపించారు.ఆయన మాట్లాడుతూ.."భూభారతి పేరుతో భూ హారతి చేస్తున్నారు. 30% కమిషన్లు తీసుకున్న తర్వాత నిషేధిత జాబితాల నుంచి భూములను తొలగిస్తున్నారు. ఉమ్మడి పౌరస్మృతి తీసుకురావాల్సిన అవసరం ఏమొచ్చింది ? ఉమ్మడి పౌరస్మృతిపై మా పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. యూనిఫామ్ అని చెప్పి కేవలం ఎన్డీఏ పాలిత రాష్ట్రాలలోనే చట్టం తీసుకు వస్తామనడంలో సహేతుకత లేదు" అని ప్రభుత్వాన్ని విమర్శించారు.తెలంగాణలో శాంతిభద్రతల పరిస్థితిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ వ్యవస్థల తీరుపై మండిపడుతూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.ఆ ట్వీట్‌లో 'కొన్నిసార్లు దాడులు, హత్యలు నేరుగా ప్రాణం తీయడంతో మొదలవవుని, పూర్తి భద్రత ఉండాల్సిన పోలీస్ స్టేషన్‌లోనే, యూనిఫామ్ ధరించిన అధికారుల కళ్ల ముందే, అత్యంత పక్కాగా ప్లాన్ చేసిన దాడితో మొదలవుతాయని అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలే ఈ గూండాగిరిని ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తున్నాయని, ఇదే తీరు కొనసాగితే త్వరలోనే రోడ్లపై దాడులు, మూకదాడులు, హింస మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పోలీస్ స్టేషన్ లోపల తన పీఆర్ మహేష్ మాణిక్య, పీఏ మహేందర్ రెడ్డిలపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ అణచివేతకు తలవంచని తెలంగాణలోని ఏ సామాన్య పౌరుడికైనా రేపు ఈ పరిస్థితి రావచ్చని హెచ్చరించారు. ప్రస్తుతం తెలంగాణ పూర్తి అరాచకత్వం అంచున నిలిచిందని విమర్శిస్తూ..'వెల్ డన్ కాంగ్రెస్.. వెల్ డన్ రాహుల్ గాంధీ' అంటూ వ్యంగ్యంగా ఎద్దేవా చేశారు.ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. జర్మనీకి చెందిన స్వెన్ ఎకార్ట్ పేరిట ఉన్న 5 గంటల 33 నిమిషాల రికార్డును అధిగమిస్తూ.. గణేష్ మాస్టర్ కేవలం 5 గంటల 14 నిమిషాల 13 సెకన్లలో 12 కిలోమీటర్ల ఈతను పూర్తి చేసి సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పారు.గణేష్ మాస్టర్ సాధించిన ఈ అద్భుత విజయం ఆంధ్రప్రదేశ్ క్రీడా ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ-2025లో టీచర్‌గా ఎంపికైన గణేష్ మాస్టర్.. మరోవైపు పారా స్విమ్మింగ్‌లో ప్రపంచ రికార్డు సాధించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని అన్నారు. ప్రతికూల పరిస్థితులను అధిగమిస్తూ, అపారమైన పట్టుదల, కఠోర సాధనతో గణేష్ మాస్టర్ సాధించిన ఈ ఘనత ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. క్రీడల్లో ప్రతిభను చాటుతూ రాష్ట్రానికి, దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మెక్సికోలోని సాల్టిల్లో వేదికగా జరిగిన ఆర్చరీ ప్రపంచ కప్ ఫైనల్ 2026లో చరిత్రాత్మక విజయం సాధించిన భారత ఆర్చర్ ధీరజ్ బొమ్మదేవరను ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందించారు. పురుషుల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణ పతకం సాధించిన తొలి భారతీయ ఆర్చర్‌గా ధీరజ్ రికార్డు సృష్టించడం దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. ముఖ్యంగా ధీరజ్ విజయంతో ఆంధ్రప్రదేశ్ క్రీడా కీర్తి మరింత ఇనుమడించిందని అన్నారు. అంకితభావం, పట్టుదల, క్రమశిక్షణతో పాటు కఠోర సాధన ఫలితంగానే ఈ అద్భుతమైన విజయం సాధ్యమైందని కొనియాడారు. భవిష్యత్తులో ధీరజ్ మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించి దేశ కీర్తిని మరింత పెంచాలని నారా లోకేశ్ ఆకాంక్షించారు.అదేవిధంగా 2026 వరల్డ్ ఉమెన్స్ ఆసియా కప్ (టీ20) టైటిల్‌ను కైవసం చేసుకున్న భారత మహిళల క్రికెట్ జట్టుకు నారా లోకేశ్ అభినందనలు తెలిపారు.

## డీఎస్సీ స్కామ్‌కు బాధ్యత వహిస్తారా? లేదా?

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిలదీశారు. నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నియామక ప్రక్రియ మీద విశ్వసనీయత పోతే నిరుద్యోగుల కలల రెక్కలు విరిగిపోతాయన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'లక్షల మంది అభ్యర్థులు న్యాయమైన అవకాశం కోసం తమ జీవితంలో అత్యంత విలువైన కాలాన్ని ఈ పరీక్షల కోసం వెచ్చిస్తారు. కష్టపడి చదివి నిజాయితీగా ఉద్యోగం పొందడం కోసం వారి కుటుంబాలు కష్టపడి సంపాదించిన డబ్బును కూడా వెచ్చిస్తారు. కానీ, వ్యవస్థ విఫలమై దానిని నిరాశ పరిచినప్పుడు, దాని ప్రభావం కేవలం ఫలితాలపైనే కాదు.. మొత్తం నియామక ప్రక్రియపైనే అభ్యర్థులకు ఉండే నమ్మకం పోతుంది. చివరకు వారు తీవ్ర నిరాశకు గురవుతారు. చంద్రబాబూ.. న్యాయంగా పరీక్షలు నిర్వహించి, అర్హులకు అవకాశం ఇవ్వడం అన్నది మీ ఇష్టాయిష్టాలు కావు. అది ప్రభుత్వం బాధ్యత. వాళ్లు పడిన కష్టానికి న్యాయం చేయాలన్న బాధ్యత, జవాబుదారీతనం అవసరమని మీకు అనిపించడం లేదా? ప్రస్తుతం బయట పడిన డీఎస్సీ కుంభకోణానికి మీరు బాధ్యత వహిస్తారా.. లేదా?' అని వైఎస్ జగన్ ఆ పోస్టులో చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. దాడి చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. యూనిఫాంలో ఉన్న పోలీసు అధికారుల సమక్షంలోనే ముసుగులు ధరించిన 15 మంది గుండాలు లోపలికి చొరబడి పక్కా ప్రణాళికతో ఈ దాడికి పాల్పడ్డారని... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యానికి ఇది నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రౌడీ రాజ్యంలా మారిందని, అణచివేతకు తలొగ్గని ప్రతీ పౌరుడికీ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.అసెంబ్లీ గేటు ఘటనకు సంబంధించి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నప్పటికీ, రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే విచారణ పేరుతో ఉదయాన్నే స్టేషన్‌కు పిలిపించి చీకటి పడే వరకు కాలయాపన చేసి ఈ కుట్రకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ గుండాలు ఈ దాడికి పాల్పడ్డారా? లేక పోలీసులే మఫ్టీలో ముసుగులు వేసుకుని వచ్చారా? అనే దానిపై నిజాలు బయటకు రావాలంటే తక్షణమే సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్టేషన్ లోపల, బయట ఉన్న సీసీటీవీ ఫుటేజీని వెంటనే భద్రపరచాలని, గాయపడిన తన సిబ్బందికి రక్షణ కల్పించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని 'ఎక్స్' వేదికగా ట్యాగ్ చేస్తూ 'వెల్‌డన్ కాంగ్రెస్' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

సీమకిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



# సీసీటీవీ ఆధారాలతో చోరీ కేసుల ఛేదన..!

రద్దీ ప్రదేశాల్లో మహిళల హ్యాండ్ బ్యాగులే టార్గెట్..
నిందితురాలి అరెస్ట్..
30 తులాల బంగారు ఆభరణాలు పూర్తిగా రికవరీ..
మంత్రాలయం సహా నాలుగు పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులకు చెక్..
దర్యాప్తు బృందాలకు ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందనలు.. రివార్డులు...












**కర్నూలు క్రైమ్, సెప్టెంబర్ 16, (సీమకిరణం న్యూస్):** రద్దీగా ఉండే ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని మహిళల హ్యాండ్ బ్యాగుల నుంచి బంగారు ఆభరణాలు, పర్సులను చోరీ చేస్తున్న నిందితురాలిని కర్నూలు పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుంచి మొత్తం 30 తులాల బంగారు ఆభరణాలను పూర్తిగా స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. బుధవారం కర్నూలు జిల్లా పోలీస్ కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు.

### మంత్రాలయంలో భారీ చోరీ...

మంత్రాలయంలో జరిగిన శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని ఆసరాగా చేసుకుని ఓ మహిళ హ్యాండ్ బ్యాగ్ నుంచి సుమారు 24 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఈ ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. తిరుపతికి చెందిన బాధితురాలు అనంతపురంలో వివాహ కార్యక్రమానికి హాజరైన అనంతరం మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి మఠానికి దర్శనం కోసం వచ్చిన సమయంలో ఈ చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఆరాధనోత్సవాల సందర్భంగా మంత్రాలయానికి రోజుకు సుమారు 50 వేల నుంచి లక్ష మంది వరకు భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో పోలీసులు ఈ కేసును సవాల్‌గా తీసుకుని దర్యాప్తు చేపట్టారు.

### సీసీటీవీ ఫుటేజీలే కీలక ఆధారం...

చోరీ ఎక్కడ, ఎప్పుడు జరిగిందనే విషయంపై తొలుత స్పష్టమైన ఆధారాలు లభించకపోవడంతో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. బాధితురాలు ప్రయాణించిన మార్గం, ఆమె కదలికలను పరిశీలించడంతో పాటు మంత్రాలయం మఠం పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. క్రైమ్ పాయింట్ ఆఫ్ వ్యూ నుంచి ఏర్పాటు చేసిన అదనపు సీసీటీవీ కెమెరాల ఫుటేజీలు దర్యాప్తులో కీలక ఆధారాలుగా మారాయి. ఫుటేజీల ఆధారంగా అనుమానితురాలిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా చోరీకి పాల్పడినట్లు వెల్లడైనట్లు ఎస్పీ తెలిపారు.

### మరో మూడు కేసుల్లోనూ ప్రమేయం...

విచారణలో బస్టాండ్లు, బస్సులు తదితర రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికులకు తెలియకుండా హ్యాండ్ బ్యాగుల నుంచి పర్సులు, బంగారు ఆభరణాలు చోరీ చేసిన మరో మూడు ఘటనల్లోనూ నిందితురాలి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో కర్నూలు త్రీ టౌన్, ఫోర్త్ టౌన్, మంత్రాలయం, పాణ్యం పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం నాలుగు చోరీ కేసులు ఛేదించినట్లు పోలీసులు తెలిపారు. ఈ నాలుగు కేసుల్లో చోరీకి గురైన బంగారు ఆభరణాల్లో మొత్తం 30 తులాల బంగారాన్ని ఒక్క గ్రాము కూడా తగ్గకుండా పూర్తిగా రికవరీ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. నిందితురాలిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. బాధితురాలి భర్త టీటీడీలో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.

### సీసీటీవీలు తప్పనిసరి..

చోరీ కేసుల ఛేదనలో సీసీటీవీ కెమెరాలు కీలక ఆధారాలుగా నిలిచాయని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ప్రైవేట్ సంస్థలు, వ్యాపారులు, ఉత్సవాల నిర్వాహకులు తమ ప్రాంగణాల్లో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రద్దీ ప్రాంతాల్లో ప్రజలు తమ బ్యాగులు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

### పోలీసు బృందాలకు ఎస్పీ రివార్డులు

చోరీకి గురైన బంగారు ఆభరణాలను పూర్తిగా రికవరీ చేసి నాలుగు కేసులను ఛేదించిన పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు. ఈ కేసుల ఛేదనలో కర్నూలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బాల నరసింహులు, హెచ్‌సీలు బి. శ్రీనివాసులు, నాగరాజు, పీసీలు శేఖర్, కృష్ణ, పరమేశ్వరుడు, వీరబాబు తదితరులు కీలకంగా పనిచేశారు. మీడియా సమావేశంలో కర్నూలు డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర, కర్నూలు త్రీ టౌన్ సీఐ శేషయ్య, కర్నూలు ఫోర్త్ టౌన్ సీఐ విక్రమ్ సింహ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు విస్తృత ఉద్యోగ అవకాశాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మంత్రి టీజీ భరత్

ఓర్వకల్లులో భారీ పెట్టుబడులకు చర్యలు --
సెమీకండక్టర్, ఫుడ్ పార్క్ పరిశ్రమలకు ప్రోత్సాహం

**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 16, (సీమకిరణం న్యూస్):** యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖల మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాను ఎంపీ బస్తీపాటి నాగరాజుతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పిస్తూ భారీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో రూ.13.5 లక్షల కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదం లభించిందని, పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదిరాయని వెల్లడించారు. ఈ పెట్టుబడులు కార్యరూపం దాల్చడం




ద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పడి, యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. కర్నూలు జిల్లా వనరులు, భౌగోళిక అనుకూలతలను సద్వినియోగం చేసుకుని ఓర్వకల్లు ప్రాంతానికి సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడులు తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఐఎస్ఎం (xూవీ) పాలసీ కింద అవసరమైన అనుమతులు, క్లియరెన్స్‌లు లభిస్తే ఓర్వకల్లులో సుమారు రూ.23 వేల కోట్ల పెట్టుబడితో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. ఈ పరిశ్రమ ద్వారా స్థానికంగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఓర్వకల్లులో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో పరిశ్రమ ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషి చేశామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై ఉన్న విశ్వాసాన్ని ఆధారంగా చేసుకుని రిలయన్స్ ప్రతినిధులతో చర్చలు జరిపి కర్నూలు జిల్లాలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించామని తెలిపారు. రిలయన్స్ ఆధ్వర్యంలో ఓర్వకల్లులో మరో ఫుడ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. కర్నూలు జిల్లాకు ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్లు కూడా అందుబాటులోకి వచ్చాయని మంత్రి తెలిపారు. జిల్లాలోని యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని పైలట్ శిక్షణ పొందాలని, నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగాల కోసం ఎదురుచూడటమే కాకుండా యువత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని మంత్రి సూచించారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా అందుబాటులోకి వచ్చే ఉద్యోగ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి టీజీ భరత్ తెలిపారు. నగరంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందన్నారు. కర్నూలు జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసి, స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, కళాశాల డీన్ శౌరుల్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 37 మంది లబ్ధిదారులకు రూ.37.53 లక్షల ఆర్థిక సాయం

మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ

**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 16, (సీమకిరణం న్యూస్) :** ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా కర్నూలుకు చెందిన 37 మంది లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖల మంత్రి టీజీ భరత్ అందజేశారు. మొత్తం రూ.37,53,439 విలువైన ఆర్థిక సహాయం లబ్ధిదారులకు అందింది. ఈ సందర్భంగా కడు మహమ్మద్ వసీమ్ ఇక్బాల్‌కు రూ.63,799, ఎ. నాగార్జున రెడ్డికి రూ.1,19,575, బర్రెంకల నాగరాజుకు రూ.1,82,188, జె. శ్రీనివాసులుకు రూ.59,029, దోకూరు వెంకటేశ్వర్లుకు రూ.56,074, సయ్యద్ ఫహద్ పీర్‌కు రూ.83,793, అవుల ఉమాదేవికి రూ.42,679, పద్మావతికి రూ.34,595, షేక్ ముబారక్‌కు రూ.44,800, సంధ్య ప్రియ దర్శినికి రూ.34,795, కాశిపోగు నరసమ్మకు రూ.20,000, కలశపురం మోహన్ రావుకు రూ.63,734, బోటికొల్ల శ్రీరాములుకు రూ.30,000, ఉన్ని కురువ నాగరాజుకు రూ.25,000, ఎం. అన్విత శ్రీకి రూ.52,057, జి. లక్ష్మీదేవికి రూ.58,734, గనమూరీ స్నేహలతకు రూ.14,941, నీలి సత్యమ్మకు రూ.23,200, వేముల శివ నాగ ప్రసాద్‌కు రూ.56,734, షేక్ మాలిక్ బాషాకు రూ.89,520, పార్వతి దేవికి రూ.40,437, పేట వెంకటేశ్వర్లుకు రూ.47,097, పాగిడాల ప్రభాకర్‌కు రూ.30,786, షేక్ సోగ్రా బికి రూ.59,520, షేక్ రిజ్వానాకు రూ.20,560, పి. సుమతికి రూ.25,000, షేక్ షాబాజ్‌కు రూ.26,218, మొహమ్మద్ యూసుఫ్‌కు రూ.15,413, సామె ప్రసాద్‌కు రూ.62,298, కొల్ల కృష్ణకు రూ.40,600, షేక్ మహమ్మద్ ఫౌజాద్‌కు రూ.63,572, చాకలి నారాయణకు రూ.51,778, కేతపల్లె అశోక్ కుమార్‌కు రూ.4,00,000, నాగరకట్ట ఖలీల్ బాషాకు రూ.2,32,758,



పుసులూరి రాజేష్‌కు రూ.10,00,000 ఫైనాన్షియల్ అసిస్టెన్స్ కింద ఆర్థిక సహాయం, సూర్యవంశం లియోరా జ్యోసెలిన్ కు సంబంధించి రూ.3,57,155, ప్రకాష్ రావు కు రూ.1,25,000 ల చెక్కులు అందజేశారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ, ప్రజలకు కష్టకాలంలో అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వైద్య చికిత్సలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం సహాయం అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలకు

రెండు సిమెంట్ బెంచులు అందజేత



**డోన్ టౌన్, సెప్టెంబర్ 16,(సీమ కిరణం న్యూస్):** రోటరీ క్లబ్ ఆధ్వర్యం లో మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలకు రెండు సిమెంట్ బెంచులు అందజేశారు ,స్థానిక మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో బుధవారం ఉదయం డోన్ రోటరీ క్లబ్ ఆధ్వర్యం లో రవి శంకర్ రెడ్డి, పూర్ణ చంద్రిక ఆర్థిక సాయం తో వారి కుమారుడు, కుమార్తె పేర్లపైన పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత కు రెండు సిమెంట్ బెంచులు క్లబ్ వారు అందజేశారు, ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది నాగభూషణ్ రెడ్డి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ చదువు పట్ల క్రమశిక్షణ ప్రేరణ కలిగి ఉండాలి అన్నారు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గంగి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిల సౌకర్యం కోసమే ఈ బెంచీలు ఈ పాఠశాలకు విరాళం ఇవడం జరిగింది అని ఆయన అన్నారు, ఈ బెంచీలు విరాళం చేసిన దాతల ఉదారత్వాన్ని కొనియాడారు, వారికి కృతజ్ఞతలు తెలిపారు, సేవా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రోటరీ క్లబ్ సబ్యులు విద్యార్థినిలు పాల్గొన్నారు,




# స్వచ్ఛ పథంతో పరిశుభ్రతకు బాటలు

డిప్యూటీ ఎం.పీ.డీ.ఓ
వై . ప్రభాకర్




**ప్యాపిలి సెప్టెంబర్ 16 (సీమ కిరణం న్యూస్) :** స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా ప్యాపిలి పెద్దపొదిల్ల రహదారి పక్కన పేరుకుపోయిన చెత్త, డంప్స్‌ను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో భాగంగా డంప్స్ ప్రాంతాలను బిఫోర్--ఆఫ్టర్ విధానంలో శుభ్రపరిచి, ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓ నాగేశ్వరరావు, పారిశుద్ధ్య కార్మికులు,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రహదారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని అధికారులు సూచించారు.

# మత సామరస్యానికి ప్రతీక డోన్ లో గణేష్ లడ్డును దక్కించుకున్న ముస్లిం యువకుడు





**డోన్ టౌన్, సెప్టెంబర్ 16,(సీమ కిరణం న్యూస్):** నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా డోన్ పట్టణంలో ఒక అద్భుతమైన మత సామరస్య ఘట్టం చోటుచేసుకుంది. పట్టణంలోని నెహ్రూనగర్ శారదా కాన్వెంట్ ఆటోస్టాండ్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డు వేలం పాటను అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో నిర్వహించారు. ఈ వేలం పాటలో స్థానిక ముస్లిం యువకుడు, ప్రముఖ ఫోటోగ్రాఫర్ టఫాతిమా స్టూడియోఊ బాబా రూ. 18,500/- పలికి గణేషుని ప్రసాదమైన లడ్డును దక్కించుకున్నారు.కులమతాలకు అతీతంగా సాగిన ఈ వేలం పాట స్థానికంగా అందరి హృదయాలను గెలుచుకుంది. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన బాబాను ఈ సందర్భంగా నెహ్రూనగర్ ప్రముఖులు, స్థానిక ప్రజలు మరియు అతని స్నేహితులు శాలువాలతో సత్కరించి, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



**డోన్ టౌన్, సెప్టెంబర్ 16,(సీమ కిరణం న్యూస్):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఇద్దరు ఉపాధ్యాయులకు ఎస్ టి యు డోన్ మండల శాఖ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. స్థానిక ఎస్ టి యు కార్యాలయంలో ఎస్ టి యు డోన్ మండల అధ్యక్షులు ఎం.రామ మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ టి యు రాష్ట్ర కార్యదర్శి జే ఎం ఎస్. ఇక్బాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన డాక్టర్ చిట్యాల దేవేంద్రప్ప, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన డి. రంగనాథ్ ను శాలువాతో, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. విద్యారంగంలో వారు అందిస్తున్న విశిష్ట సేవలను, విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న కృషిని రాష్ట్ర కార్యదర్శి జే .యండి ఇక్బాల్ ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ జి.వి.రమణ మాట్లాడుతూ – "ఉపాధ్యాయుడు సమాజానికి మార్గదర్శి. అవార్డులు పొందిన ఉపాధ్యాయులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, వారి స్ఫూర్తితో మరెంతో మంది ఉపాధ్యాయులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, ఆర్థిక కార్యదర్శి రామదాసు, సీనియర్ నాయకులు శ్రీనివాస కుమార్, భాస్కర్ టి. శ్రీనివాసులు, కిరణ్ కుమార్, శివ ప్రసాద్,జానకి రాముడు, సుంకన్న, వెంకటేశ్వర్లు, శివరామయ్య, ముబారక్, తిమ్మప్ప, రాము నాయక్,రామాంజనేయులు, రాంప్రసాద్, చంద్రబాబు,షేక్ హుస్సేన్, రామ చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# వేలంపాటలో లడ్డూ దక్కించుకున్న పయ్యావుల బ్రదర్స్



**నెల్లూరు, ఆత్మకూరు, సెప్టెంబర్ 16,(సీమకిరణం న్యూస్):** ఆత్మకూరు మండలం, అప్పారావుపాళెం గ్రామంలో రామాలయం దగ్గర ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద బుధవారం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలంపాట నిర్వహించారు. ఈ లడ్డు వేలం పాటలో గ్రామానికి చెందిన ఐక్య ఫౌండేషన్ చైర్మన్, ఆర్కే జనరల్ స్టోర్స్ అధినేత పయ్యావుల రామకృష్ణచౌదరి, పయ్యావుల మారుతి నాయుడు లు రూ.1,56,000 లకు గణనాథుడి లడ్డూను వేలం ద్వారా దక్కించుకున్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డూ వేలం పాటలో లడ్డు దక్కించుకున్న పయ్యావుల బ్రదర్స్ ను ఇంటి వరకు డప్పు వాయిద్యాలతో సాగనంపారు. లడ్డును అనంతరం పయ్యావుల బ్రదర్స్ గ్రామస్తులకు బంధువులకు భక్తులకు ప్రసాదం పంచి పెట్టారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ మహాసభలకు మంత్రి టీజీ భరత్‌కు ఆహ్వానం

జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఫెడరేషన్ ప్రతినిధుల విజ్ఞప్తి



**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 16, (సీమకిరణం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) కర్నూలు జిల్లా 4వ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించాలని కోరుతూ ఫెడరేషన్ ప్రతినిధులు రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్‌ను కలిశారు. ఈ నెల 19వ తేదీన కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో నిర్వహించనున్న జిల్లా మహాసభలకు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించాలని కోరుతూ మంత్రికి ప్రతినిధి బృందం ఆహ్వాన పత్రాన్ని అందజేసింది. మంత్రి టి.జి. భరత్‌ను కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. గోరంట్లప్ప, జిల్లా సీనియర్ నాయకులు టి.జి. ప్రసాద్, చంద్రమోహన్, శివశంకర్ ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహాసభలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని, ముఖ్య అతిథిగా హాజరై మహాసభలను ప్రారంభించాలని ప్రతినిధులు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి టి.జి. భరత్ సానుకూలంగా స్పందిస్తూ జిల్లా మహాసభలకు హాజరవుతానని తెలిపారు.

## ఘనంగా కైవల్య రెడ్డి జన్మదిన వేడుకలు..



**నెల్లూరు, ఆత్మకూరు, ఏఎస్ పేట, సెప్టెంబర్ 16, (సీమకిరణం న్యూస్) :** ఏఎస్‌పేట మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తనయ, ముద్దుల కుమార్తె ఆనం లీలా కైవల్య రెడ్డి జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆనం ముఖ్య అనుచరులు పులిమి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు షేక్ నౌషీర్ అలీ, నల్లశెట్టి రాజశేఖర్,మొహిన్, సుకుమార్ ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు ఆనం అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కైవల్య రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, విజయవంతమైన జీవితాన్ని కొనసాగించాలని ఆశీర్వదించారు. అలాగే రానున్న రోజుల్లో రాజకీయ పదవులు అలంకరించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు..

## మంత్రి ఆనం సారథ్యంలో గణేష్ నిమజ్జనం..

గణేష్ కమిటీ,ఎన్డీఏ కూటమి వినూత్న ఏర్పాట్లు..



**నెల్లూరు, ఆత్మకూరు, సెప్టెంబర్ 16, (సీమకిరణం న్యూస్) :** ఆత్మకూరు పట్టణ చరిత్రలో తొలిసారిగా వినాయక నిమజ్జనోత్సవాల సందర్భంగా గణనాథునికి ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు స్వాగత వేదికను ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సారథ్యంలోని ఎన్డీఏ కూటమి నాయకులకు దక్కింది. వినాయక నిమజ్జనోత్సవంలో భాగంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే గణనాథుని విగ్రహాలకు ఘన స్వాగతం పలికి, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించేలా ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ సెంటర్ వద్ద ప్రత్యేక స్వాగత వేదికను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలు, మార్గదర్శకత్వంలో గణేష్ ఉత్సవ కమిటీ మరియు ఎన్డీఏ కూటమి నాయకులు టిడిపి,బిజెపి,జనసేన శ్రేణులు దగ్గరుండి పర్యవేక్షించారు. నిమజ్జనోత్సవం భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య, క్రమశిక్షణతో జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. ఆత్మకూరులో వినాయక నిమజ్జనోత్సవాలకు ఈ తరహాలో ప్రత్యేక స్వాగత వేదికను ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి కావడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. “గణపతి బప్పా మోరియా” నినాదాల మధ్య గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికేందుకు ఆత్మకూరు లో వేదిక ఏర్పాటు పై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఏఎస్ పేటలో ఘనంగా ఆనం కైవల్య రెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు ఆత్మకూరు ఏఎస్ పేట సెప్టెంబర్ 16: సీమకిరణం న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకురాలు, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తనయ ఆనం లీలా కైవల్య రెడ్డి జన్మదిన వేడుకలు ఏ ఎస్ పేట మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన ఏఎస్ పేటలో రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ పేట దర్గా సెంటర్ లో కేక్ ను కట్ చేసి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు పరస్పరం తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే మండలంలోని హసనాపురం గ్రామంలో మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు సూచనలు మేరకు ఆనం లీలా కైవల్య రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రహమత్ నవాజ్ మైనారిటీ నాయకులు షకీల్, రషీద్ అహ్మద్ ,ఐటిడిపి మండల అధ్యక్షుడు షానూర్, ఏఎస్ పేట గ్రామ ప్రధాన కార్యదర్శి జాకీర్, బూత్ కన్వీనర్ మునీమ్ భాష, ఆఫ్రిద్, ఫరీద్, గోపాల్ రెడ్డి, జమాల్ తదితరులు పాల్గొన్నారు.





## ఆరోగ్యానికి అసలైన నియమాలు ఎప్పుడు ఎలా తింటే మంచిదో తెలుసా





పతాంజలిని స్థాపించిన యోగా గురువు బాబా రామ్‌దేవ్ బాబా. ఆచార్య బాలకృష్ణ ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రజలకు అవసరమైన ఆయుర్వేద సమాచారాన్ని కూడా అందిస్తున్నారు. ఇందులో భాగంగానే మీరు ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి సహాయపడే ఆహారానికి సంబంధించిన కొన్ని ప్రత్యేకమైన విషయాలను వివరించారు. ఆయుర్వేదం ప్రకారం సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చో తెలియజేశారు. ఆ వివరాల్లోకి వెళితే... ఆహారం, ఆరోగ్యం ఒకదానికొకటి ప్రత్యక్షంగా దగ్గరి సంబంధం కలిగి ఉంటాయి. మీరు ఆరోగ్యంగా ఉండాలనుకుంటే ఆహారంలో పోషకాలు సమృద్ధిగా ఉండేలా చూసుకోవడం మాత్రమే కాదు..ఆహారానికి సంబంధించిన కొన్ని నియమాలను పాటించడం కూడా తప్పనిసరి అంటున్నారు.. పతాంజలిని స్థాపించిన యోగా గురువు బాబా రామ్‌దేవ్ బాబా. ఆచార్య బాలకృష్ణ ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రజలకు అవసరమైన ఆయుర్వేద సమాచారాన్ని కూడా అందిస్తున్నారు. ఇందులో భాగంగానే మీరు ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి సహాయపడే ఆహారానికి సంబంధించిన కొన్ని ప్రత్యేకమైన విషయాలను వివరించారు. ఆయుర్వేదం ప్రకారం సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చో తెలియజేశారు. ఆ వివరాల్లోకి వెళితే ఆరోగ్యానికి ఆహారం ఎంత ముఖ్యమో అందరికీ తెలుసు. ఆయుర్వేదం ప్రకారం ఆహారం నాణ్యత సరిగ్గా ఉండటంతో పాటు, దాని పరిమాణం, మీరు తినే పరిస్థితులు కూడా మీ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయంటున్నారు పతంజలి వ్యవస్థాపకుడు రామ్‌దేవ్, బాల్కృష్ణ. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటం విషయానికి వస్తే, గుండె జబ్బులు, ఊబకాయం మొదలైన వాటికి భయపడి ప్రజలు నెయ్యి, నూనెతో చేసిన వాటిని తినడం మానేస్తారు. అయితే ఆయుర్వేదం మన ఆహారంలో తగినంత నెయ్యి, నూనె ఉండాలని చెబుతుంది. నూనె, నెయ్యి ఆహార రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయని చెబుతున్నారు. మన శరీరం సరిగ్గా పని చేయాలంటే కొవ్వు కచ్చితంగా అవసరం అంటున్నారు. ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు ఏ,డీ,ఈ, కే లను శరీరం గ్రహించేలా చేస్తాయి. ఇవి హార్మోన్ల ఉత్పత్తికి చాలా అవసరం. ఇవన్నీ మన చర్మాన్ని, మెదడును ఆరోగ్యంగా ఉంచుతాయని చెబుతున్నారు. ఆచార్య బాలకృష్ణ చెప్పిన వివరాల ప్రకారం.. ఎప్పుడూ తాజాగా తయారుచేసిన, వేడి ఆహారాన్ని మాత్రమే తినాలని చెబుతున్నారు. ఇటువంటి ఆహారం రుచికరంగా ఉండటమే కాకుండా పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. అలాంటి ఆహారం సులభంగా జీర్ణం అవుతుందని అంటున్నారు. నిల్వ ఉంచిన ఆహారాన్ని వేడి చేసి అస్సలు తినకూడదని అంటున్నారు. ఆహారం రుచి మాత్రమే కాదు, దాని రంగు, వాసన, వడ్డించే విధానం కూడా జీర్ణ రసాలను ప్రేరేపిస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. అలాగే, భోజనం చేసేప్పుడు మీ చుట్టూ ఉన్న పర్యావరణం కూడా అంలే అనుకూలంగా ఉండాలని చెబుతున్నారు. ఆహారాన్ని బాగా వడ్డించడం ఎంత ముఖ్యమో, మీరు కూర్చుని తినే వాతావరణం ఆహ్లాదకరంగా, ప్రశాంతంగా ఉండటం కూడా అంతే ముఖ్యం. అంటున్నారు. ఇందులో పరిశుభ్రత అత్యంత ముఖ్యమైనది అంటున్నారు. ఇతరులతో కలిసి భోజనం చేయడానికి ప్రయత్నించాలని ఆయుర్వేదం చెబుతుంది. ఆహారాన్ని ఎల్లప్పుడూ ఏకాగ్రతతో తినాలి. భోజనం చేసేటప్పుడు వేరే దేనిపైనా దృష్టి పెట్టకండి. సింధూర్ నుండి బాలాకోట్ వరకు..భారత్ సత్తాను నిరూపించిన ఆపరేషన్స్ ఇకపోతే, ఆహారం తినే విధానానికి సంబంధించిన నియమాల గురించి మాట్లాడుకుంటే, ఆయుర్వేదం ప్రకారం, కాళ్లకు చెప్పులు, బూట్లు ధరించి ఎప్పుడూ తినకూడదు. ఆహారాన్ని గౌరవించడం మాత్రమే కాదు, పాదరక్షలు ధరించడం వల్ల పాదాల నుండి వేడి ఉత్పత్తి అవుతుంది. దీంతో జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కాబట్టి ఇది చాలా ముఖ్యం. చేతులు, కాళ్ళు కడుక్కుని, తుడుచుకున్న తర్వాతే ఆహారం తీసుకోవాలి. ముందుగా ప్రకృతికి ప్రార్థన చేసి కృతజ్ఞతలు తెలియజేయాలి. తినడానికి ముందు, 2-3 సిప్స్ నీరు త్రాగండి. ఇది గొంతు మార్గాన్ని క్లియర్ చేస్తుంది. మీరు ఆహారాన్ని మరింత సులభంగా తినగలుగుతారు. ఆహారాన్ని చేతులతో తినాలి. ఇది ఆహారం పట్ల ఆసక్తిని పెంచుతుంది. అప్పుడే మీరు వేడి, చలిని ఆస్వాదిస్తారు. నేలపై సౌకర్యవంతమైన స్థితిలో కూర్చుని మాత్రమే భోజనం చేయాలని చెబుతున్నారు. కానీ, నిలబడి, నడుస్తూ తినడం సరైనది కాదని అంటున్నారు. అలాగే, తినేటప్పుడు సంతోషంగా ఉండటం కూడా ముఖ్యం. ప్రతికూల భావోద్వేగాలు జీర్ణక్రియపై చెడు ప్రభావాన్ని చూపుతాయని అంటున్నారు.. ఇది జీర్ణ రసాల స్రావాన్ని అడ్డుకుంటుందని చెబుతున్నారు. దీంతో అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయని అంటున్నారు. అంతేకాదు.. మీరు ఎలాంటి వ్యాధులు లేని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలనుకుంటే సమయానికి ఆహారం తీసుకోవడం ఉత్తమమని ఆయుర్వేదం చెబుతోంది. ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి సరైన సమయంలో క్రమం తప్పకుండా తినండి. దీనితో పాటు, గుర్తుంచుకోవలసిన మరికొన్ని విషయాలు కూడా ఉన్నాయి. మొదటిసారి తిన్న ఆహారం పూర్తిగా జీర్ణమైనప్పుడు, అంటే మీకు సరిగ్గా ఆకలిగా అనిపించడం ప్రారంభించినప్పుడు, అప్పుడు మాత్రమే ఆహారం తినండి. లేకపోతే, కడుపులో ఇప్పటికే ఉన్న జీర్ణం కాని రసం తాజా ఆహారంతో కలిసిపోతుంది. ఇది శరీర దోషాలను మరింత దిగజార్చి, మీ శరీరాన్ని వ్యాధులకు గురి చేస్తుంది. అందుకే మధ్యాహ్న భోజనం 12 నుండి 2 గంటల మధ్య తీసుకోవాలి. ఇది శరీరానికి బలాన్ని ఇస్తుంది. ఆహారం కూడా సరిగ్గా జీర్ణమవుతుంది. దీని కారణంగా అన్ని పోషకాలు లభిస్తాయి. ఆహారం నుండి శరీరానికి సరైన పోషకాలు అందేలా చూసుకోవడానికి, మీరు సరైన పరిమాణంలో తినడం ముఖ్యం. దీని కోసం, తినేటప్పుడు మీ కడుపులో మూడింట ఒక వంతు లేదా నాలుగో వంతు ఖాళీగా ఉండేలా చూసుకోవాలి. ఇది ఆహారం జీర్ణం కావడానికి సహాయపడుతుంది. వాత కదలికను కూడా నియంత్రిస్తుందని పతంజలి వ్యవస్థాపకుడు ఆచార్య బాలకృష్ణ అంటున్నారు. వీటిని మీ రోజువారీ జీవితంలో అలవాటు చేసుకుంటే మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవచ్చునని చెబుతున్నారు.

## సింధూరం స్వచ్ఛమైనదో నకిలీదో గుర్తించేదెలా అసలు ఎలా తయారు చేస్తారంటే








కాదేదీ కల్తీకి అనర్హం అన్న సామెతను సార్థకం చేస్తూ దేశంలో అనేక వస్తువులు, నిత్యవసర వస్తువులు, తినే ఆహారం అన్నింటిలోనూ కల్తీకి తెగబడుతున్నారు కొందరు కేటుగాళ్లు. పాలు, పెరుగు, జున్ను, పండ్లు, కూరగాయలు, ఉప్పు, పప్పు, వంటనూనెలు ఇలా ఒక్కటేమిటీ.. ఈ కలికాలంలో ప్రతిదీ కల్తీమయమే. అరటి, మామిడి, బొప్పాయి వంటి పండ్లు, తియ్యటి చక్కెరలో కెమికల్స్, బెల్లం రంగు, రుచి రావడం కోసం కూడా రసాయనాలు వాడుతున్నారు. చివరకు ఆడవాళ్లు నుదుటన ధరించే సింధూరంలోనూ కల్తీ ఉంటుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మార్కెట్లో నకిలీ సిందూరం దొరుకుతుండటంతో మహిళలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. అసలు, నకిలీ సిందూరాలను ఎలా గుర్తించాలో తెలుసుకుందాం. హనుమంతుడి విగ్రహం ఎప్పుడు సింధూరముతో నిండి వుంటుంది. ముత్తాయిదువులు నుదిటన ధరించే సింధూరం ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే సింధూరం ఒక చెట్టు కాయల నుంచి తయారు చేస్తారు. దీనిని లిపిస్టిక్ ట్రీ అని కూడా అంటారు. సింధూరం చెట్టు కాయలు స్ట్రాబెర్రీకి చాలా దగ్గరగా ఉంటాయి. హనుమంతుడి విగ్రహం ఎప్పుడు సింధూరముతో నిండి వుంటుంది. ముత్తాయిదువులు నుదిటన ధరించే సింధూరం ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే సింధూరం ఒక చెట్టు కాయల నుంచి తయారు చేస్తారు. దీనిని లిపిస్టిక్ ట్రీ అని కూడా అంటారు. సింధూరం చెట్టు కాయలు స్ట్రాబెర్రీకి చాలా దగ్గరగా ఉంటాయి.

**1 / 5**

ఆయా ప్రాంతాలని బట్టి ఎరుపు, మెరూన్ రంగుల్లో ఈ కాయలు ఉంటాయి. కాయని వలిచి అందులో ఉండే పిక్కల నుండి సింధురాన్ని తీస్తారు. ఆ పిక్కలని ఎండబెట్టి పొడి చేస్తే సింధూరం పొడి తయారవుతుంది. పచ్చి పిక్కలని నలిపితే కూడా చేతికి సింధూరం రంగు అంటుకుంటుందని చెబుతున్నారు. ఇదీ అసలైన సిందూరం. సింధూరం కాయలోని గింజలన్నీ ఒక పాత్రలో చేర్చి కాస్త నీళ్ళు చిలకరించి కలిపితే సింధూరం తయారైనట్టే. ఆయా ప్రాంతాలని బట్టి ఎరుపు, మెరూన్ రంగుల్లో ఈ కాయలు ఉంటాయి. కాయని వలిచి అందులో ఉండే పిక్కల నుండి సింధురాన్ని తీస్తారు. ఆ పిక్కలని ఎండబెట్టి పొడి చేస్తే సింధూరం పొడి తయారవుతుంది.



పచ్చి పిక్కలని నలిపితే కూడా చేతికి సింధూరం రంగు అంటుకుంటుందని చెబుతున్నారు. ఇదీ అసలైన సిందూరం. సింధూరం కాయలోని గింజలన్నీ ఒక పాత్రలో చేర్చి కాస్త నీళ్ళు చిలకరించి కలిపితే సింధూరం తయారైనట్టే.



**2 / 5**

ఇకపోతే, ఈ సింధూరం చెట్టు ఆకులు తమలపాకు కి దగ్గరగా ఉంటాయట. తెల్లటి పూలు పూస్తాయి. గుత్తులు గుత్తులుగా కాయలు కాస్తాయి. కాయలు విచ్చుకుంటాయి. ఎంత జాగ్రత్తగా విచ్చుకుంటుందంటే.. కాయలోని సగం డిప్ప మూత తెరిచినట్టుగా పైకి లేస్తుంది. కానీ, ఒక్క గింజ కూడా కిందపడదు. ఇకపోతే, ఈ సింధూరం చెట్టు ఆకులు తమలపాకు కి దగ్గరగా ఉంటాయట. తెల్లటి పూలు పూస్తాయి. గుత్తులు గుత్తులుగా కాయలు కాస్తాయి. కాయలు విచ్చుకుంటాయి. ఎంత జాగ్రత్తగా విచ్చుకుంటుందంటే.. కాయలోని సగం డిప్ప మూత తెరిచినట్టుగా పైకి లేస్తుంది. కానీ, ఒక్క గింజ కూడా కిందపడదు.


**3 / 5**

అసలు సిందూరం చెట్టు నుండి తయారవుతుంది. నకిలీ సిందూరం లెడ్, సింథటిక్ రంగులతో తయారవుతుంది. గుర్తించడానికి కాస్త సిందూరాన్ని తీసుకుని చేతిపై వేసుకుని బాగా రుద్ది ఊదండి.. అప్పుడు అది ఎగిరిపోతే అసలు, చేతికి అంటుకుంటే నకిలీ అని గుర్తుపెట్టుకోండి. సింథటిక్ రంగుల వల్ల నకిలీ సిందూరం చేతికి అంటుకుంటుంది. అసలు సిందూరం చెట్టు నుండి తయారవుతుంది. నకిలీ సిందూరం లెడ్, సింథటిక్ రంగులతో తయారవుతుంది. గుర్తించడానికి కాస్త సిందూరాన్ని తీసుకుని చేతిపై వేసుకుని బాగా రుద్ది ఊదండి.. అప్పుడు అది ఎగిరిపోతే అసలు, చేతికి అంటుకుంటే నకిలీ అని గుర్తుపెట్టుకోండి. సింథటిక్ రంగుల వల్ల నకిలీ సిందూరం చేతికి అంటుకుంటుంది.

**4 / 5**

సున్నం, సింథటిక్ రంగులు, గాజు ముక్కలతో నకిలీ సిందూరం తయారవుతుంది. అసలు సిందూరం మొక్కల నుండి సేకరించిన విత్తనాలతో తయారవుతుంది. నెత్తిన చిటికెడు సిందూరం కూడా అనారోగ్యాలకు దారితీయవచ్చు. సిందూర తయారీలో వాడే కెమికల్స్ జుట్టు రాలడానికి కారణం కావచ్చు. సున్నం, సింథటిక్ రంగులు, గాజు ముక్కలతో నకిలీ సిందూరం తయారవుతుంది. అసలు సిందూరం మొక్కల నుండి సేకరించిన విత్తనాలతో తయారవుతుంది. నెత్తిన చిటికెడు సిందూరం కూడా అనారోగ్యాలకు దారితీయవచ్చు. సిందూర తయారీలో వాడే కెమికల్స్ జుట్టు రాలడానికి కారణం కావచ్చు.

## ఉదయం నిద్రలేవగానే గ్లాసుడు గోరువెచ్చని నీళ్లు తాగితే మీ లైఫ్‌లో సరికొత్త చాప్టర్ మొదలైనట్లే



చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగాలని పదేపదే చెబుతుంటారు. నిజంగా.. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. అయితే ఈ అలవాటు మన ఆరోగ్యానికి ఎంత మంచిదో మీకు తెలుసా..? ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగడం ఓ మంచి అలవాటు. అందుకే చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఈ విషయాన్ని పదేపదే చెబుతుంటారు. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. అయితే ఈ అలవాటు మన ఆరోగ్యానికి ఎంత మంచిదో మీకు తెలుసా..? అవును. ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మన ఆరోగ్యంలో అనేక మార్పులు వస్తాయట. ఆయుర్వేదం నుంచి సైన్స్ వరకు ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు త్రాగడం ప్రయోజనకరమని చెబుతుంది. కాబట్టి ఉదయం నిద్రలేచిన తర్వాత గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరంపై ఎలాంటి ప్రభావాలు ఉంటాయో ఇక్కడ తెలుసుకుందాం..

**ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..**

**జీర్ణవ్యవస్థ బాగుంటుంది**

ఉదయం పూట నిద్ర లేచిన వెంటనే గోరువెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు చాలా మేలు జరుగుతుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగించి కడుపు తేలికగా అనిపించేలా చేస్తుంది. ఇది పేగు కండరాలను కూడా సడలిస్తుంది.

**విషాన్ని తొలగిస్తుంది**

ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరం పూర్తిగా నిర్విషీకరణ చెందుతుంది. ఈ నీరు శరీరం నుంచి విషాన్ని బయటకు పంపి, శరీరాన్ని లోపలి నుంచి శుద్ధి చేసి, చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. కొంతమంది నిమ్మకాయ, తేనె కలిపి తాగుతారు. ఇది నిర్విషీకరణ ప్రక్రియకు మరింత సహాయపడుతుంది.

**ఏపీ పీజీసెట్ 2025 దరఖాస్తు గడువు పెరిగిందోచ్..**

**ఎప్పటి వరకంటే?**

**జీవక్రియను పెంచుతుంది**

మీరు బరువు తగ్గాలనుకుంటే ఉదయం గోరువెచ్చని నీరు తాగడం మంచిది. ఇది శరీర జీవక్రియను పెంచుతుంది. కాబట్టి, కేలరీలు వేగంగా కరుగుతాయి. ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రోజంతా శక్తి లభిస్తుందని వైద్యులు అంటున్నారు. శరీరం చురుగ్గా ఉంటుంది కూడా.

**రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది**

ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. అదనంగా ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఇది కండరాలపై ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది.

**చర్మ కాంతి పెరుగుతుంది**

ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. శరీరాన్ని లోపలి నుంచి శుభ్రపరిచి మేలు చేస్తుంది. దాని ప్రభావాలు చర్మంపై కూడా కనిపిస్తాయి. అంతేకాకుండా గోరువెచ్చని నీరు చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. మొటిమలు, ముడతలను తగ్గించి చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. చర్మ సంబంధిత సమస్యలతో బాధపడేవారు రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది.

**గమనిక:**

ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com